నవ దుర్గాదేవి ఆలయంలో బోనాల పండుగ



నవ దుర్గాదేవి ఆలయంలో పూజలు చేస్తున్న కలెక్టర్, సీపీ

సుభాష్‌నగర్, ఆగస్టు 2 : జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో ఉన్న నవ దుర్గాదేవి ఆలయంలో శుక్రవారం బోనాల పండుగ నిర్వహించారు. కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు.. సీపీ కల్మేశ్వర్‌తో కలిసి ఆలయంలో పూజలు చేసి మాట్లాడారు. సంస్కృతీ సంప్రదాయాలకు ఇందూరులో బోనాల పండుగ అద్దం పడుతున్నదన్నారు. పెద్ద ఎత్తున పండుగను నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. అనంతరం అన్నదానం చేశారు.

బోనాలను ఎత్తుకున్న టీఎన్జీవోస్ ప్రతినిధులు, అధికారులు

నేటి నుంచి తీజ్ సంబురాలు

సుభాష్‌నగర్, ఆగస్టు 2 : బంజారాల సంప్రదాయ పండుగ తీజ్ ఉత్సవాలు నేటి (శనివారం) నుంచి కంఠేశ్వర్‌లోని పాలిటెక్నిక్ మైదానంలో నిర్వహించనున్నారు. ఇందుకోసం తీజ్ నిర్వహణ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. 3న తీజ్ బోయేరో, 4న బొరేడి తీజ్, 9న ఢమోలి తీజ్, 10 గణ్‌గోర్ తీజ్, 11న తీజ్ వెరాయేరో (తీజ్ నిమజ్జనం) కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కమిటీ ప్రతినిధులు మాజీ కార్పొరేటర్ చాంగుబాయి, డాక్టర్ చంద్రకళ, సులోచనా రాణి, మోతీలాల్, హరికృష్ణ శుక్రవారం తెలిపారు. 11న పాలిటెక్నిక్ నుంచి పాత కలెక్టరేట్ మైదానం వరకు డప్పువాయిద్యాలతో శోభాయాత్ర నిర్వహించి, జానకంపేట్ చెరువులో గోధుమ బుట్టలను నిమజ్జనం చేయనున్నారు.

'దోస్త్' ప్రత్యేక కేటగిరీ ధ్రువపత్రాల పరిశీలన

డిచ్‌పల్లి, ఆగస్టు 2 : టీయూ పరిధిలో 2024-25 సంవత్సరానికి సంబంధించి డిగ్రీ ప్రవేశాలకు దోస్త్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రత్యేక కేటగిరి అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియను టీయూలోని అడ్మిన్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. దివ్యాంగులు/సీఏపీ/ఎన్‌సీసీ/స్పోర్ట్స్/ఎక్స్‌ట్రా కరిక్యూలర్ యాక్టివిటీస్ విద్యార్థుల ధ్రువపత్రాలను పరిశీలించినట్లు దోస్త్ కో-ఆర్డినేటర్ కె. సంపత్‌కుమార్ తెలిపారు. ఎన్‌సీసీ -3, స్పోర్ట్స్ -2, దివ్యాంగులు-1 కేటగిరీలో అడ్మిషన్ పొందారని వెల్లడించారు.

ప్రధానమంత్రి మోదీ పిలుపు మేరకు జిల్లాకేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో 'అమ్మ పేరిట ఒక మొక్క' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ క్షేత్ర కార్యాలయం, ఆకాశవాణి- నిజామాబాద్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యాలయంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.

– కంఠేశ్వర్, ఆగస్టు 2

అంత్యక్రియలకు దాతల విరాళాలు

ముప్కాల్, ఆగస్టు2: మండల కేంద్రానికి చెందిన దోమకొండ బాలమ్మ శుక్రవారం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. మృతురాలి అంత్యక్రియల కోసం పలువురు ప్రముఖులు విరాళాలు అందజేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్ రూ.5వేలు, మాజీ సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్ రూ.5వేలు, మాజీ ఎంపీపీ సామ పద్మా వెంకట్‌రెడ్డి రూ.3వేలు, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు జోగు నర్సయ్య రూ.2,500. మాజీ ఉప సర్పంచ్ బ్రహ్మదండి సువర్ణ లింగం, కె.గంగాధర్ 50 కిలోల బియ్యం అందజేశారు.

ఆర్మూర్ పట్టణంలోని కొత్త బస్టాండ్, మామిడిపల్లి, పెర్కిట్ చౌరస్తా వద్ద ఏర్పడిన గుంతలను టీడీపీ నాయకులు శుక్రవారం పూడ్చివేసి నిరసన తెలిపారు. ఆపార్టీ నాయకులు దేగాం యాదవ్ గౌడ్ మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్లపై పెద్దగుంతలు ఏర్పడినా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మాక్లూర్ మండలంలోని అడవి మామిడిపల్లి వద్ద రైల్వే బ్రిడ్జి సమీపంలో రోడ్లపై ఏర్పడిన గుంతలను టీడీపీ నాయకులు పూడ్చివేశారు.

–ఆర్మూర్‌టౌన్/మాక్లూర్, ఆగస్టు 2

తల్లిపాలు అమృతంతో సమానం

సుద్దులంలో ఉత్సవాల్లో పాల్గొన్న వైద్యారోగ్య, అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారులు

ఆర్మూర్‌లోని ప్రభుత్వ దవాఖానలో తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్న ఐసీడీస్ అధికారులు, సిబ్బంది

డిచ్‌పల్లి/ కోటగిరి/ పొతంగల్/ రుద్రూర్/ మోర్తాడ్/ఆర్మూర్ టౌన్/ శక్కర్‌నగర్, ఆగస్టు 2: జిల్లావ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలు కొనసాగుతున్నాయి. ముర్రుపాలు, తల్లిపాల ప్రాముఖ్యతపై వైద్యారోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు గర్భిణులు, బాలింతలకు శుక్రవారం అవగాహన కల్పించారు. తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని, బిడ్డకు ఆరునెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలని సూచించారు. తల్లిపాలు పట్టడం ద్వారా బిడ్డతోపాటు తల్లికి కలిగే ప్రయోజనాలను వివరించారు.

డిచ్‌పల్లి మండలం సుద్దులంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఉత్సవాలు నిర్వహించారు. పొతంగల్ పీహెచ్‌సీలో గర్భిణులకు తల్లిపాల ప్రాముఖ్యతపై ఐసీడీఎస్ పొతంగల్ మండల సూపర్‌వైజర్ సుమలత, హెల్త్ సూపర్‌వైజర్ సావిత్రి అవగాహన కల్పించారు. ఎత్తొండ అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్లు వరలక్ష్మి, మాధవి అవగాహన కల్పించారు. రుద్రూర్, చిక్కడ్‌పల్లి, రాయకూర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత, అంగన్‌వాడీ టీచర్లు సునంద, చంద్రకళ, స్వప్న అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణులకు సీమంతం నిర్వహించారు. మోర్తాడ్‌లోని క్లస్టర్ దవాఖానలో గర్భిణులకు ఏసీడీపీవో జ్ఞానేశ్వరి, డాక్టర్ సునీత అవగాహన కల్పించారు. ఆర్మూర్ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దవాఖానలో బాలింతలు, గర్భిణులకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. బోధన్ పట్టణంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో తల్లిపాల ప్రాముఖ్యతపై ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధికా రాథోడ్ సిబ్బందితో కలిసి అవగాహన కల్పించారు.

మానవత్వం చాటిన అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు

పొతంగల్, ఆగస్టు 2 : పొతంగల్ పీహెచ్‌సీలో గర్భిణులు, బాలింతలకు వైద్యారోగ్య సిబ్బంది తల్లిపాల వారోత్సవాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమానికి వచ్చిన దోమలెడ్గి గ్రామానికి చెందిన ఓ గర్భిణి ఆరోగ్యపరంగా అవస్థ పడింది. కడుపులో నొప్పిగా ఉందని తనతో కుటుంబీకులు ఎవరూ రాలేదని ఆందోళన చెందగా.. అవగాహన కల్పించేందుకు వచ్చిన అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు సుమలత, మణి ఆమెకు సపర్యలు చేసి ఓదార్చారు. గర్భిణి కుటుంబీకులకు సమాచారం చేరవేసి, గర్భిణిని అంబులెన్స్‌లో బాన్సువాడ ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లి మానవత్వం చాటారు. గర్భిణి కుటుంబీకులు దవాఖానకు వచ్చిన తర్వాత, వారికి అప్పగించి పలు సూచనలు చేశారు.

గర్భిణిని దవాఖానకు తీసుకెళ్తున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు సుమలత, మణి

ఆదర్శ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లు

జక్రాన్‌పల్లి, ఆగస్టు 2 : మండలకేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో నేడు (శనివారం) స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ రాజేశ్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 7, 8వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. అర్హులు ఉదయం 10 గంటలకు పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లు పొందాలని కోరారు.

నిజామాబాద్ ఆర్టీసీ రీజియన్‌కు రూ.143.56 కోట్ల ఆదాయం

ఖిల్లీవాడి, ఆగస్టు 2 : మహాలక్ష్మి పథకం ద్వారా నిజామాబాద్ ఆర్టీసీ రీజియన్‌కు రూ.143.56 కోట్ల ఆదాయం వచ్చిందని ఆర్టీసీ రీజియన్ ఆర్ఎం జానీరెడ్డి తెలిపారు. జిల్లాకేంద్రంలోని ఆర్టీసీ రీజియన్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. డిసెంబర్ 9 నుంచి జూలై 31 వరకు రూ. 3.82 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఉచిత ప్రయాణాన్ని వినియోగించుకున్నారని తెలిపారు. సగటున ప్రతిరోజూ 1.66 లక్షల మంది ప్రయాణిస్తున్నట్లు చెప్పారు.

నడ్పల్లిలో ఆరోగ్య శిబిరం

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

డిచ్‌పల్లి, ఆగస్టు 2 : మండలంలోని నడ్పల్లిలో వైద్యారోగ్య సిబ్బంది శుక్రవారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఇందల్వాయి పీహెచ్‌సీ వైద్యుడు వినీత్, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు శిబిరంలో పాల్గొని గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

రుద్రూర్ మండలంలోని రాయకూర్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత కారణంగా శుక్రవారం అన్ని తరగతుల విద్యార్థులందరినీ ఒకే చోట కూర్చోబెట్టి విద్యాబోధన చేశారు. ఇటీవల ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులు శుక్రవారం నిర్వహించిన సీఎం కృతజ్ఞతా సభకు తరలి వెళ్లారు. 1 నుంచి 8వ తరగతి విద్యార్థులందరికీ ఇద్దరు ఉపాధ్యాయులే ఉండడంతో ఒకే చోట కూర్చోబెట్టి పాఠాలు బోధించారు.

– రుద్రూర్, జూలై 2

పోక్సో కేసులో నిందితుడి రిమాండ్

వినాయక్‌నగర్, ఆగస్టు 2 : నగరంలోని రెండోటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఐదేండ్ల బాలికపై లైంగికదాడికి పాల్పడిన ఘటనలో నిందితుడు గణేశ్‌ను శుక్రవారం కోర్టులో హాజరుపర్చినట్లు ఎస్సై రాము తెలిపారు. బాలికపై గురువారం లైంగికదాడికి పాల్పడగా బాలిక కుటుంబీకుల ఫిర్యాదు మేరకు నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని, బాలికను వైద్యపరీక్షల నిమిత్తం జిల్లా ప్రభుత్వదవాఖానకు తరలించామని తెలిపారు.

సంక్షిప్తంగా..

- **సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం** - సుభాష్‌నగర్: జిల్లాకేంద్రంలో కళాకారులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. రాష్ట్రప్రభుత్వం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులకు పీఆర్సీ పెంచినందుకు క్షీరాభిషేకం చేశామని తెలిపారు.
- **ఇసుక డంపులకు వేలం** - పొతంగల్, ఆగస్టు 2 : మండలంలోని తహసీల్ కార్యాలయంలో ఆర్ఐ సాయిలు ఆధ్వర్యంలో ఇటీవల సీజ చేసిన 14 ట్రిప్పుల ఇసుక డంపులకు శుక్రవారం వేలం నిర్వహించారు. పొతంగల్‌కు చెందిన యాదుల్ రూ.6,500కు దక్కించుకున్నారు.
- **బదిలీపై వెళ్తున్న వార్డెన్‌కు సన్మానం**- కోటగిరి, ఆగస్టు 2 : మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల బాలికల వసతి గృహం వార్డెన్ శ్యామల ఆర్మూర్ బాలికల హాస్టల్‌కు బదిలీ అయ్యారు. మాజీ సర్పంచ్ బీర్కూర్ గంగాధర్, విండో చైర్మన్ కూచి సిద్ధు ఆధ్వర్యంలో ఆమెను గ్రామస్తులు శుక్రవారం సన్మానించారు. జగిత్యాల బాలికల హాస్టల్ వార్డెన్ సుక్రుత్ కోటగిరికి రానున్నారు.
- **రోడ్డుపై గుంతల పూడ్చివేత**- సిరికొండ, ఆగస్టు 2 : మండలంలోని తాళ్లరామడుగు ప్రధానరహదారిపై వర్షానికి గుంతలు ఏర్పడ్డాయి. వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కోవడంతో వీడీసీ ఆధ్వర్యంలో మొరంతో గుంతలను పూడ్చివేశారు.
- **గవర్నమెంట్ ప్లీడర్ సన్మానం** – వినాయక్‌నగర్, ఆగస్టు 2 : నిజామాబాద్ కోర్టులో గవర్నమెంట్ ప్లీడర్‌గా నియామకమైన వెంకటరమణా గౌడ్‌ను జేసీఏ నిజామాబాద్ ఇందూరు అధ్యక్షుడు మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. జేసీఏ జోన్ ఆఫీసర్ నయన్, టీం సభ్యులు సందీప్, నాగేందర్, జైపాల్, బంధన్, బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ సన్మానించి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.
- **కుట్టుమిషన్ అందజేత** - కంఠేశ్వర్, ఆగస్టు 2 : జిల్లాకేంద్రంలోని ద్వారకానగర్‌కు చెందిన పేద మహిళ లక్ష్మికి కుట్టుమిషన్‌ను శుక్రవారం అందజేశామని లయన్స్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ డైమండ్ అధ్యక్షుడు సిర్ప రాజేశ్వర్ తెలిపారు. లయన్స్ ప్రతినిధులు నరేంద్రకుమార్ షా, హర్దీప్‌సింగ్ సహకారంతో మిషన్‌ను అందజేసినట్లు చెప్పారు.
- **'మహిళలను సీఎం అగౌరవపర్చడం బాధాకరం'** – ధర్పల్లి, ఆగస్టు 2 : అసెంబ్లీలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అగౌరపర్చడం బాధాకరమని తాజా మాజీ ఎంపీపీ సారికా హన్మంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ పెద్దలు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ప్రభుత్వం ప్రతిపక్షాన్ని అణిచివేయేలా చూడడం సరికాదన్నారు.
- **మహిళా సమాఖ్య వార్షిక మహాజనసభ** - మోర్తాడ్, ఆగస్టు2: కమ్మర్‌పల్లి మండల మహిళా సమాఖ్య వార్షిక మహాజనసభను శుక్రవారం నిర్వహించారు. కమ్మర్‌పల్లి తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రాజశ్రీనివాస్ ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. మహిళలు రుణాలతో వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా వృద్ధి చెందాలని సూచించారు. ఏపీఎం కుంట గంగాధర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు రోజారాణి, సిబ్బంది రవికుమార్, శ్రీనివాస్, నవీన్, భాగ్యలక్ష్మి, పీరియా, అలేఖ్య, అనసూయ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.
- **మండల సమాఖ్య కార్యవర్గం** - మోర్తాడ్, ఆగస్టు2: కమ్మర్‌పల్లి మండల సమాఖ్య నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా రోజారాణి, ఉపాధ్యక్షురాలిగా రాద, కార్యదర్శిగా వాసవి, సహాయకార్యదర్శిగా మౌనిక, కోశాధికారిగా కమల ఎన్నికయ్యారు.
- **స్వచ్ఛదనం-పచ్చదనంపై అవగాహన**- భీమ్‌గల్, ఆగస్టు 2: మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి విష్ణువర్ధన్‌రెడ్డి స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంపై కార్యదర్శులు, ఉపాధిహామీ, ఐకేపీ సిబ్బందికి అవగాహన కల్పించారు.

గంజాయి కలిగిన యువకుడి అరెస్టు

వినాయక్‌నగర్, ఆగస్టు 2 : గంజాయి కలిగిన యువకుడిని నైట్ పెట్రోలింగ్ సిబ్బంది అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రెండు రోజుల క్రితం ఫోర్త్ టౌన్ సిబ్బంది న్యాల్‌కల్ రోడ్డు ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా తెల్లవారుజామున 3 గంటలకు ఓ యువకుడు అనుమానాస్పదంగా ఎదురుపడ్డాడు. సదరు యువకుడిని తనిఖీ చేయగా.. ఎండు గంజాయి ప్యాకెట్లతో పాటు గంజాయి నింపిన సిగరెట్లు, బీడీలు లభించాయి. సిర్పూర్ గ్రామానికి చెందిన యువకుడిగా గుర్తించి, కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

కాలువలో పడి మహిళ మృతి

ఇందల్వాయి, ఆగస్టు 2 : ఇందల్వాయి పోలీస్‌స్టేషన్ పరిధిలోని స్టేషన్ తండాకు చెందిన కట్రోత్ భారతి (43) గురువారం రాత్రి ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతిచెందినట్లు ఎస్సై మనోజ్ తెలిపారు. ఇంటి సమీపంలోని కాలువ వద్దకు కాలకృత్యాలకు వెళ్లిన భారతి.. ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతిచెందింది. మృతురాలి కుమారుడు ధరిసింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చెరువులో పడి యువకుడు..

పొతంగల్, ఆగస్టు 2 : మండలంలోని దోమలెడ్గికి చెందిన యువకుడు చెరువులో పడి మృతిచెందాడు. ఎస్సై సందీప్ తెలిపిన వివరాల ప్రకారం.. గాండ్ల సుదర్శన్ (31) కూలి పనులు చేసేవాడని, గురువారం పొలం వద్ద పని ఉందని ఇంటి నుంచి వెళ్లి, తిరిగి ఇంటికి రాలేదు. గ్రామస్తుల సమాచారం మేరకు చెరువు వద్దకు వెళ్లి చూడగా మృతిచెందాడు. మృతుడి తల్లి దేవిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

డీఎఫ్‌వో, ఏడీఎఫ్‌వోల బాధ్యతల స్వీకరణ

వినాయక్‌నగర్, ఆగస్టు 2 : నిజామాబాద్ డీఎఫ్‌వోగా గౌతం, అడిషనల్ ఫైర్ ఆఫీసర్‌గా సైదులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వారికి ఫైర్ సిబ్బంది స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలను అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, సీపీ కల్మేశ్వర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

కొనసాగుతున్న స్పెషల్ డ్రైవ్

వినాయక్‌నగర్, ఆగస్టు 2 : వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించేలా చర్యలు చేపట్టాలని ఇటీవల సీపీ కల్మేశ్వర్ ఆదేశించిన నేపథ్యంలో సివిల్, ట్రాఫిక్ పోలీసులు నగరంలోని ప్రధాన కూడళ్ల వద్ద స్పెషల్‌డ్రైవ్ చేపడుతున్నారు. రాంగ్‌రూట్‌లో నడిపితే వాహనాలను సీజ్ చేసి ఆర్టీఏ అధికారులకు అప్పగిస్తున్నారు. శుక్రవారం పలు ప్రాంతాల్లో పోలీసులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్న వారి వాహనాలను ఫొటో తీసి జరిమానా పంపారు. స్పెషల్ డ్రైవ్ రోజూ కొనసాగుతుందని ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, సీఐ వెంకటనారాయణ తెలిపారు.

రాంగ్‌రూట్‌లో వస్తున్న కారును ఫొటో తీస్తున్న ట్రాఫిక్ పోలీస్

పీహెచ్‌సీ తనిఖీ

భీమ్‌గల్, ఆగస్టు 2: జిల్లా వైద్యాధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆమె శుక్రవారం పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. మొదటిసారిగా వచ్చిన డీఎంహెచ్‌వోను పీహెచ్‌సీ డాక్టర్ అజయ్ పవార్, ఆయుర్వేదిక్ డాక్టర్ తేజస్విని, హోమియోపతి డాక్టర్ శ్రీలత పుష్పగుచ్ఛ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డీఎంహెచ్‌వో దవాఖాన రికార్డులను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం పరిసరాల్లో పిచ్చిమొక్కలను తొలగించాలని ఆదేశించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో మొక్క నాటారు. భీమ్‌గల్ పట్టణానికి చెందిన డీఎంహెచ్‌వో రాజశ్రీ తొలిసారిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చినందున కౌన్సిలర్లు తుమ్మ భూదేవి ముత్తెన్న, గంగాధర్, నర్సయ్య, సతీశ్ సన్మానించారు. గ్రామానికి చెందిన డాక్టర్ జిల్లా అధికారిగా రావడంపై సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా వైద్యాధికారిణిని సన్మానిస్తున్న వైద్య సిబ్బంది

ఘనంగా సుదర్శన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఆగస్టు 2 : మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి పుట్టినరోజును కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయనను కలిసి, పుష్పగుచ్ఛాలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ధర్పల్లిలో, రుద్రూర్ మండలకేంద్రంలోని బస్టాండ్ వద్ద కాంగ్రెస్ నాయకులు కేట్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రుద్రూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పలకలను పంపిణీ చేశారు. నగరంలోని గిరిజన సంక్షేమ శాఖ కళాశాల హాస్టల్‌లో కాంగ్రెస్ నగర అధ్యక్షుడు సుభాష్ జాదవ్ పండ్లు పంపిణీ చేశారు. బోధన్ శ్రీ చక్రేశ్వర శివమందిరంలో, మారుతీ మందిరంలో కాంగ్రెస్ నాయకులు పూజలు చేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. రక్తదాన శిబిరం, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆర్మూర్ తపస్వీ ఆశ్రమ విద్యార్థులకు అన్నదానం చేసినట్లు మున్సిపల్ వైస్‌చైర్పర్సన్ లావణ్య తెలిపారు. మోర్తాడ్, బాల్కొండ, భీమ్‌గల్, బోధన్, సాలూరా, ఎడపల్లి, రెంజల్, నవీపేట, నందిపేట్, ముప్కాల్ తదితర మండలాల్లో కాంగ్రెస్ నాయకులు సంబురాలు నిర్వహించారు.

బోధన్‌లో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మలేషియాలో రాంచంద్రాపల్లి వాసి మృతి

మాక్లూర్, ఆగస్టు 2: మండలంలోని రాంచంద్రాపల్లి గ్రామం ఒడ్డెర కాలనీకి చెందిన శిరసు వెంకటి(45) మలేషియాలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఉపాధి కోసం వెళ్లిన మృతుడు అనారోగ్యంతో మూడు రోజుల క్రితం మృతి చెందాడు. మృతదేహాన్ని తెప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని గ్రామానికి చెందిన హెల్పింగ్ యూత్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. శనివారం లేదా ఆదివారం మృతదేహం వచ్చే అవకాశముందన్నారు. మృతుడికి భార్యా పిల్లలు ఉన్నారని తెలిపారు.

చికిత్స పొందుతూ ఒకరు..

నవీపేట, ఆగస్టు 2: మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన దోసపల్లి చంద్రయ్య(55) చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందినట్లు ఎస్సై యాదగిరిగౌడ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. చంద్రయ్య గతంలో రెండు పెండ్లిళ్లు చేసుకొన్నాడు. దాంపత్య జీవితంలో మనస్పర్థలు రావడంతో వారి నుంచి విడాకులు తీసుకున్నాడు. అనంతరం మూడో పెండ్లి చేసుకున్నాడు. గతేడాది ఓ వివాహితపై లైంగికదాడికి పాల్పడగా చంద్రయ్యపై కేసు నమోదైంది. ఈ కేసు కొనసాగుతోంది. గ్రామంలో మంగళి షాపు నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇటీవల మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది గతనెల 29న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. జిల్లా ప్రభుత్వ దావాఖానలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. భార్య జమున ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చేపల వేటకు వెళ్లి ఒకరు..

బోధన్ రూరల్ , ఆగస్టు2: పెగడాపల్లి గ్రామంలో ఎండీ మౌలానా (55) సోమవారం ఉదయం చేపల వేటకు వెళ్లాడు. తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ లభించలేదు. శుక్రవారం సాయంత్రం పశువుల కాపారులకు వాగులో మృతదేహం కనిపించింది. పోలీసులు మృతదేహాన్ని బయటికి తీయించారు. మృత్యుడి భార్య జరినా బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మౌలానా చేపల వేటకు వెళ్లి ప్రమాదవషాత్తు కాలు జారి వాగులో పడిపోయి మృతి చెంది ఉంటాడని పోలీసులు తెలిపారు. మృత్యుడికి భార్య, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు.

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో 'రైతు పొలం బాట'

మాక్లూర్/భీమ్‌గల్, ఆగస్టు2: మాక్లూర్ మండలంలోని మాదాపూర్, మాక్లూర్ గ్రామాల్లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రైతు పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ట్రాన్స్‌కో అధికారులు పంటపొలాలకు వెళ్లి రైతులకు అవగాహన కల్పించారు. ట్రాన్స్‌కో డీఈ శ్రీనివాస్ బోర్లకు కెపాసీటర్లు బిగించుకోవాలని సూచించారు. దీంతో ట్రాన్స్‌ఫార్మర్లపై లోడు తగ్గుతుందని, మోటార్లు కాలిపోయే ప్రమాదం ఉండదని చెప్పారు. కార్యక్రమంలో ఏడీ అశోక్(నందిపేట్), ఏఈ గోపీనాయక్, లైన్ ఇన్‌స్పెక్టర్ గోపాల్ స్వామి పాల్గొన్నారు.భీమ్‌గల్ మండలం చేంగల్‌లో విద్యుత్ శాఖ అధికారులు పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. 15వ నంబర్ లోకేషన్‌లో విద్యుత్ లైన్లో చెట్ల కొమ్మల నరికివేశారు. రెండు వంగిపోయిన పోల్స్‌ను సరిచేశారు. ఎనిమిది లూజ్ లైన్లను సరిచేశారు. 11 కేవీ ఏబీ స్విచ్ రిపేర్ చేశారు.

మొరం టిప్పర్ పట్టివేత

నవీపేట, ఆగస్టు 2: మండల కేం